క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: వైటీ చెరువు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బెస్త నారాయణ స్వామి (58) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి బుధవారం ఉదయాన్నే గ్రామానికి చేరుకొని నారాయణ స్వామి మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కో ఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయన వెంటున్నారు.

ఘనంగా గజగౌరి నిమజ్జనం

పామిడి: పట్టణంలో బుధవారం వాసవి మాతృ మండలి ఆధ్వర్యంలో గజగౌరి మాతా నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మేళతాళాల నడుమ అమ్మవారి ప్రతిమను ఊరేగింపుగా తీసుకెళ్లి పెన్నానదిలో నిమజ్జనం చేశారు. అంతకుముందు వారు స్థానిక కన్యకా పరమేశ్వరి మాతా ఆలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృమండలి అధ్యక్షురాలు రాజేశ్వరి, ఆర్య వైశ్య మహిళలు పాల్గొన్నారు.

వాహనం బోల్తా

గుంతకల్లు రూరల్: ఎస్‌ఆర్‌కే కన్‌స్ట్రక్సన్స్‌కు చెందిన బొలెరో వాహనం బుధవారం ఉదయం నక్కనదొడ్డి ఐటీసీ వద్ద టైర్ పగిలి బోల్తా పడింది. అదే సమయంలో అటువైపుగా వస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్ వెంటనే తన కారును ఆపి బొలేరో వాహనం వద్దకు చేరుకున్నారు. వాహనం లోపల ఇరుక్కు పోయిన కూలీలను తనతో ఉన్న వారి సాయంతో బయటకు తీయించారు. ప్రమాదంలో గాయపడిన నలుగురు కూలీలను అంబులెన్స్‌లో గుంతకల్లు ఆసుపత్రికి తరలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు క్షతగాత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

బ్రిడ్జి పనులు వేగవంతంగా చేయండి

యల్లనూరు: బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డితో కలిసి యల్లనూరు వద్ద చిత్రావతి నదిపై రూ.1.95 కోట్లతో చేపడుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. నాణ్యతలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు.

పశువులకు టీకా తప్పనిసరి

గార్లదిన్నె: పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని పశువైద్యాధికారి రమేష్ పేర్కొన్నారు.బుధవారం కనంపల్లి, మర్తాడులో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

ఉచిత అంబులెన్స్ ప్రారంభం

యాడికి: మండల కేంద్రానికి చెందిన గాధం శెట్టి శ్రీనివాసులు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గాధంశెట్టి బల రామయ్య ఉచిత అంబులెన్స్ బుధవారం ప్రారంభించాడు. ఆపద సమయంలో పేద వారు గుత్తి, తాడిపత్రి, అనంతపురానికి డీజిల్ ఖర్చుతో అంబులెన్సు తీసుకుపోవచ్చన్నారు.

రైతు మృతి

పెద్దవడుగూరు: ఆత్మహత్యకు యత్నించిన రైతు బుధవారం రాత్రి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు..క్రిష్టిపాడుకు చెందిన రైతు బోయ మారు కొండయ్య (50) మూడెకరాల పొలం ఉంది. ఒకటిన్నర ఎకరాను కౌలుకు తీసుకుని అందులో ఆకుతోట సాగు చేశాడు. దాదాపు రూ.6 లక్షల దాకా అప్పులున్నాయి. వీటిని తీర్చే మార్గం తెలియక మూడు రోజుల క్రితం పొలంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతడిని అనంతపురం తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



మహిళా దినోత్సవం సందర్భంగా చిక్కేపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: నవరత్నాల పథకాలతో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం తొమ్మిదో రోజు ప్రజ సంక్షేమయాత్ర చిక్కేపల్లిలో ప్రారంభమై నామనాంకపల్లి, షేక్‌పల్లి, ధర్మాపురం వరకు సాగింది. ఆయా గ్రామాల్లోని కార్యకర్తలు, అభిమానులు మహిళలు ఎమ్మెల్యేకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పలు సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని పరిష్కరించామన్నారు. అదే స్ఫూర్తితో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ప్రజా సంక్షేమయాత్ర చేపట్టానన్నారు. గతంలో బాబూ పాలన చూసి విసుగెత్తిపోయిన ప్రజలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై నమ్మకంతో పట్టం కట్టారన్నారు. జగనన్న ఎన్నికల హామీలను 98 శాతం నెరవేర్చి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇలాంటి నాయకుడికి మళ్లీ పట్టంకడితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు నారాయణ, అనీల్ కుమార్ రెడ్డి, చిక్కేపల్లి, ధర్మాపురం, నామనాంకపల్లి సర్పంచులు మూల దివ్య, రమేష్ నాయుడు, నొస్సం అశ్వనీ, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నాయకులు ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, నామనాంకపల్లి రఘునాథరెడ్డి, చిక్కేపల్లి రామేశ్వర్ రెడ్డి ,అశ్వత్థం ఆలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, షేక్‌పల్లి నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, హనుమంతురెడ్డి, రాఘవేంద్రరెడ్డి, నామనాంకపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, లాల్ శేఖర్ రెడ్డి, చిన్న రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పల్లా గోవిందు, ధర్మాపురం చిన్నశివయ్య, వెంకటరమణ, దబ్బర శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభ

తాడిపత్రి : పెద్దపప్పూరు మండలంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్ర గురువారం ముగియనుంది. యాత్ర ముగింపు సందర్భంగా పెద్దపప్పూరులో గురువారం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు.

గ్లోబల్ సమ్మిట్‌తో ఉపాధి అవకాశాలు పుష్కలం

– ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు: విశాఖపట్నం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా పారిశ్రామిక దిగ్గజాలతో తమ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం చారిత్రక ఘట్టమని, తద్వారా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడంపై బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో రూ.13.41 లక్షల కోట్ల పెట్టుబడులతో 378 ఒప్పందాలు జరగడం ద్వారా దాదాపు 6 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. సీఎం జగన్ పారిశ్రామిక దిగ్గజాలకు తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి భరోసా కల్పించడంతో సమ్మిట్ విజయవంతమైందన్నారు. దీంతో దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల సీఎంగా ఉన్న దాచుకో..దోచుకో అన్న చందంగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. బాబు హయంలో సమ్మిట్ పేరట కొందరి అనామకులకు సూటు, బూట్లు వేసి నాటకాలు వేశారని ఆరోపించారు. ఉద్యోగులకు బకాయిగా ఉన్న పీఎఫ్, జీపీఎఫ్, రిటైర్మెంట్ గ్రాట్యూటీని ఈ నెల 31లోగా చెల్లిస్తామని ప్రభుత్వ ప్రకటించడం హర్షణీయమన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి..

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే వైవీఆర్ పిలుపునిచ్చారు. మహిళ దినోత్సవం సందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం వైఎస్ జగన్ మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వీరశైవలింగయత్ కార్పొరేషన్ రాష్ట్ర సభ్యుడు పాటిల్ యుగంధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, పట్టణ మాజీ అధ్యక్షుడు ఎద్దుల శంకర్, మండల కన్వీనర్ బి.మోహన్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఖలీల్, కౌన్సిలర్ లింగన్న, మాజీ కౌన్సిలర్ రాజశేఖర్, నాయకులు దశరథరెడ్డి, దేవేంద్రప్ప, మల్లికార్జునశాస్త్రి, మస్తాన్, గఫర్‌ఖాన్, ఖలీఫా, నూర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే మహిళా సాధికారత



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మహిళా సాధికారత సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం రోటరీపురంలోని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం మహిళా ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మహిళలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతున్నారన్నారు. అనంతరం మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ నాగరత్నమ్మ, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత, బీకేఎస్, శింగనమల ఎంపీపీలు సునీత, యోగీశ్వరి, గార్లదిన్నె జెడ్పీటీసీ సంధ్యారాణి, బీకేఎస్ వైస్ ఎంపీపీ జయలక్ష్మి, బీకేఎస్ సర్పంచ్ పార్వతి పాల్గొన్నారు.

పామిడి: పట్టణ మెప్మా కార్యాలయంలో బుధవారం ప్రగతి పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మధుశ్రీ, పట్టణ అధ్యక్షురాలు నిర్మల కేక్ కట్‌చేశారు. మెప్మా టీఎంసీ చంద్రశేఖర్, సమాఖ్య ఆర్పీలు, లీడర్లు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని శాంతి ప్రియ ఆసుపత్రి వైద్యురాలు శాంతిప్రియను బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ కార్యదర్శి కుళ్లాయిబాబు సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: నాయనవారిపల్లిలో కొల్లాగయ్య, గంపమల్లయ్య ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాతిదూలం లాగుడు పోటీల్లో ఉత్సాహంగా సాగాయి. పోటీలను ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ప్రారంభించారు. చక్రాయిపేటకు చెందిన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎద్దుల రవీంద్రానాథ్‌రెడ్డి వృషభాలు ప్రథమ బహుమతి గెలుపొందగా, ఆలూరు సాంబశివారెడ్డి రూ.60,116 అందజేశారు. కడప జిల్లా పోతురెడ్డిపల్లి ప్రసాద్‌రెడ్డి వృషభాలు ద్వితీయ స్థానంలో నిలవగా వైఎస్సార్‌సీపీ నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి రూ.50,116 అందజేశారు. మూడో బహుమతి ఊబిచెర్లకు చెందిన గోవిందు వృషభాలు గెలుపొందగా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ నేత చామలూరు రాజగోపాల్ రూ.40,116 అందించారు. నాలుగో బహుమతి మేడిమాకులపల్లి తిరుపాలు వృషభాలు గెలుపొందగా సాకే నాగన్న రూ.30,116 అందజేశారు. ఐదో బహుమతిని కడప జిల్లా మైదుకూరు వెంకటేష్ వృషభాలు గెలువగా, శంకర్‌రెడ్డి రూ.20,116, ఆరవ బహుమతిని గుత్తికి చెందిన బాలాజీ వృషబాలు విజయం సాధించగా రాముడు రూ.10,116, ఏడో బహుమతిని నంద్యాల జిల్లా నేరడచెర్ల వెంకటేష్ వృషబాలు గెలుపొందగా ,నాగప్ప రూ.6,116లు అందించారు. ఉట్టికొట్టే పోటీల్లో నాయనవారిపల్లికి చెందిన నాగేంద్ర, మనోజ్ గ్రూపు సభ్యులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ట్రాక్టర్ రివర్స్ పందేన్ని ఆనంద రావుపేటకు చెందిన రాము, నాయనవారిపల్లికి మురళీ, స్లో బైక్ పందెంలో రేగడి కొత్తూరుకు కిరణ్ కుమార్‌రెడ్డి, నాయనవారిపల్లికి చెందిన గాజుల శ్రీకాంత్ గెలుపొందారు. విజేతలకు డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రంగస్వామి, బాదే ఆదినారాయణ, గాజుల నారాయణస్వామి బహుమతులు అందజేశారు.

విద్యార్థికి తీవ్ర గాయాలు

గుత్తి రూరల్: కొత్తపేట గ్రామ సమీపంలోని 67వ నెంబరు జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం బైక్‌పై నుంచి కిందపడి విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. తాడిపత్రికి చెందిన రామచంద్రారెడ్డి కొత్తపేట వద్ద బైక్‌పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు అతడిని గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రోడ్డు పనులు పూర్తి చేయండి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని మెయిన్‌రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. బుధవారం మెయిన్‌రోడ్డు పాత బస్టాండ్ ఏరియాలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. పనుల్లో జాప్యం కారణంగా వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పెద్దవడుగూరులో హరీష్‌యాదవ్ ప్రచారం

పెద్దవడుగూరు : వైఎస్సార్‌సీపీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మద్దతుగా యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్ మండల కేంద్రంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి, జిల్లా ప్రతినిధి పాశం రంగస్వామియాదవ్, ప్రకాష్‌రెడ్డి, శేషారెడ్డి, శ్రీరాములు, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

పామిడి: వైఎస్సార్‌సీపీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించుకుందామని గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు రామలింగప్ప కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులు, కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, ఓసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, పామిడి మండల పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి, వెంకటసాయి గుప్తా, హరినాథ్‌రెడ్డి, రామ్‌నాథ్‌రెడ్డి, వెంకటేష్, చిన్నరాయుడు, గోపాల్, మధు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పామిడిలో పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, వంకరాజుకాలువ, నెమళ్ళవల్లి, సొరకాయలపేట, కండ్లపల్లి రూరల్ సచివాలయ కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

తాడిపత్రి టౌన్: స్థానిక సీపీఐ కాలనీ, సుంకులమ్మపాలెంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కెట్టు యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, నాయకులు బాబయ్య, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: పశ్చిమ రాయలసీమ వైఎస్సార్‌సీపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్స్ అభ్యర్థి రామచంద్రారెడ్డిని గెలిపించుకుందామని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మాజీ సర్పంచి ఓబులేసు నివాసంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 14 సచివాలయాల పరిధిలో 964 ఓట్లు ఉన్నాయన్నారు. ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు ప్రభాకర్‌రెడ్డి, చాంద్‌బాషా, జాఫర్, తిరుమలాపురం, యల్లనూరు సర్పంచ్‌లు రామాంజులరెడ్డి, పెద్ద ఓబులమ్మ, యల్లనూరు ఉప సర్పంచ్ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాతపల్లి నాగార్జునరెడ్డి, యోగానందరెడ్డి, పురుషోత్తం నాయుడు, బాలవెంకటరెడ్డి, జయరామిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జరుగు శ్రీనివాసులు, గంగిరెడ్డి, నాగేంద్ర, తిరుపాల్‌రెడ్డి, యల్లనూరు ఓబులేసు, ప్రతాప్‌రెడ్డి, ఆదిరెడ్డి, శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

నార్పల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని ప్రభుత్వ విద్యసలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన దుగుమర్రిలో విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రచారం చేశారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, డైరెక్టర్ దాడితోట బాషా, ఖాదర్‌వలీఖాన్, మస్నీల శివయ్య, బాలనాగి బాలకృష్ణ, రాజారెడ్డి, గోపాల్, శంకర్,శివ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పశ్చిమ రాయలసీమ వైఎస్సార్‌సీపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్స్‌అభ్యర్థి రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను, టీచర్లను వైఎస్సార్‌సీపీ నాయకులు అభ్యర్థించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బీ, వైస్ చైర్‌పర్సన్‌లు వరలక్ష్మి, పద్మలత, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్‌యాదవ్, పట్టణ కన్వీనర్ పీరా,పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు వరదరాజులు, వాల్మీకి శివ,కేవీ రమణ, ఫరూక్, నరేష్‌ల ఆధ్వర్యంలో వార్డు ఇన్‌చార్జ్‌లు బుధవారం గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

శింగనమల: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రమణనాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సీహెచ్‌సీలో కేక్ కట్ చేశారు. సీహెచ్‌సీలో పని చేస్తున్న మహిళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహిళలు వైద్య రంగంలో రాణిస్తున్నారని, వారి ఓర్పు, సహనం వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులు త్వరగా కోలుకుంటున్నారన్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రి: రూరల్ పరిధిలోని టెక్, సీవీఆర్టీ ఇంజనీరింగ్ కళాశాలల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టెక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళ అన్నది లేకపోతే సృష్టి లేదన్నారు. ఉమెన్స్ క్లబ్ చైర్మన్ కేటీ ప్రశాంతి మహిళల గొప్ప తనాన్ని వివరించారు. సీవీఆర్టీ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ బీవీ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంధూధర్‌రెడ్డి కళాశాల మహిళా ఆచార్యుల చేత విద్యార్థినిల సమక్షంలో కేక్ కట్ చేయించారు. వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

తాడిపత్రి టౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణంలో బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, న్యాయవాదులు బాస్కర్‌రెడ్డి, కొండయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు. చిన్నపొలమడలో ఆర్డీటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, ఆర్డీటీ ఏటీయల్ రామాంజనేయులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించిన మహిళలను సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించి మహిళలను ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు సురేంద్రనాథ్ సత్కరించారు. స్థానిక ఆర్‌వీ స్వామి కల్యాణ మండలంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన మహిళలను సన్మానించారు. అలాగే రోటరీ క్లబ్ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షుడు షాకీర్ అధ్యక్షతన మహిళ దినోత్సవం జరిగింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

పెద్దవడుగూరు: పెద్దవడుగూరు, క్రిష్టిపాడు పాఠశాలల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, మహిళా అభివృద్ధి సొసైటీ ఆర్పీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.



ప్రాణరక్షణ కల్పించండి

గుత్తి: ఆసీఫ్, సాయి అనే ఇద్దరు వ్యక్తుల నుంచి తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని గుత్తికి చెందిన పలువురు ట్రాన్స్‌జెండర్లు బుధవారం సీఐ వెంకటరామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. గుత్తికి చెందిన ట్రాన్స్‌జెండర్లు రవీనా, రేష్మీ, సీమా, రుఖియా మాట్లాడుతూ అనంతపురానికి చెందిన ఆసీఫ్, గుత్తి ఆర్ఎస్‌కు చెందిన ట్రాన్స్‌జెండర్ సాయి రాత్రి వేళ వాహనాల్లో రోజూ ఒకరిద్దరు చొప్పున ట్రాన్స్‌జెండర్లను బలవంతంగా ఎత్తుకెళ్లి అనంతపురంలోని ఓ రహస్య ప్రాంతంలో ఉంచి చిత్ర హింసలు పెడుతున్నారన్నారు. ప్రతి ట్రాన్స్‌జెండర్ డబ్బు ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరించడంతోపాటు విచక్షణా రహితంగా కొడుతున్నారన్నారు.

నలుగురికి గాయాలు

యాడికి: మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి వివరాల మేరకు..మండల కేంద్రానికి చెందిన వీరాంజనేయులు, ఓబులేసు బుగ్గరోడ్డులో ఉన్న పెట్రోల్ బంకు నుంచి యాడికికి బైక్‌పై బయలుదేరారు. బోయరెడ్డిపల్లెలోని పెన్నా ఫ్యాక్టరీ కార్మికులు యాడికిలో పని ముగించుకుని వెళ్తుండగా టీటీడీ కల్యాణ మండపం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. వీరాంజనేయులు తలకు తీవ్రగాయమైంది. ఓబులేసుతోపాటు మరోఇద్దరి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. వారిని 108లో యాడికి ఆసుపత్రికి తరలించారు.

